# సీనియర్ ఇంటర్ పౌరశాస్త్రం 2 మార్కుల ప్రశ్నలు

## 2 మార్కుల ప్రశ్నలు

### 1. భారత రాజ్యాంగం- చారిత్రక నేపథ్యం

1. **మితవాదుల గురించి రాయండి.**

జ. మితవాదుల దశను సంస్కరణల శకంగా, ఉదారవాద యుగంగా పేర్కొనవచ్చు. దాదా బాయ్ నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ, ఉమేష్‌చంద్ర బెనర్జీ మితవాదుల్లో ప్రముఖ నాయకులు. వీరు బ్రిటిష్ వారి విధానాల పట్ల పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.

2. **అతివాదులు అనుసరించిన పద్ధతులను రాయండి.**

జ. 1. విదేశీ వస్తువులను బహిష్కరించడం.
2. స్వదేశీ వస్తువులను వినియోగించడం.
3. ప్రభుత్వ పదవులను, గౌరవ బిరుదులను త్యజించడం.
4. విద్యావ్యాప్తిని ప్రోత్సహించడం.

3. **గాంధీ దశను వివరించండి.**

జ. భారత స్వాతంత్ర్యోద్యమ దశలో గాంధీ యుగానికి ఎనలేని ప్రాముఖ్యత ఉంది. 1920-47 మధ్యకాలంలో గాంధీజీ నాయకత్వంలో జాతీయోద్యమం నడిచింది. ఈ దశలో గాంధీ అతివాదులు, మితవాదుల పద్ధతులను మేళవించి జాతీయోద్యమాన్ని నడిపారు.

4. **శాసనోల్లంఘన ఉద్యమం గురించి తెల్పండి.**

జ. మహాత్మగాంధీ మార్గనిర్దేశంలో భారతజాతీయ కాంగ్రెస్ ఈ ఉద్యమాన్ని 1930 మార్చి 12న ఆరంభించింది. ఆ ఉద్యమంలో ప్రధానంగా మూడు దశలు ఉన్నాయి.
1. మొదటి దశలో ఉప్పు సత్యాగ్రహాన్ని నిర్వహించడం.
2. రెండో దశలో గాంధీజీ అరెస్టుకు నిరసనగా హర్తాళ్లు, పికెటింగ్‌లు నిర్వహించడం.
3. వ్యక్తిగత శాసనోల్లంఘన ఉద్యమాన్ని పాటించడం.

5. **మింటో-మార్లే సంస్కరణల చట్టం గురించి రాయండి.**

జ. మింటో-మార్లే సంస్కరణల చట్టాన్ని భారత ప్రభుత్వ చట్టం-1909గా పిలుస్తారు. భారత జాతీయోద్యమ కాలంలో భారతీయుల రాజకీయ ఆకాంక్షలను సంతృప్తి పరిచే లక్ష్యంతో ఈ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం రూపకల్పనలో భారత రాజప్రతినిధి లార్డ్‌మింటో, భారత వ్యవహారాల కార్యదర్శి లార్డ్ మార్లీ కీలక పాత్ర పోషించారు.

6. **రాజ్యాంగ పరిషత్ గురించి రాయండి.**

జ. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి డా. బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన 1946లో రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్‌లో మొత్తం 389 సభ్యులు ఉన్నారు. రాజ్యాంగ పరిషత్‌కు 1946 జూన్/ జూలైలో ఎన్నికలు జరిగాయి.

7. **రాజ్యాంగ ముసాయిదా కమిటీ గురించి రాయండి.**

జ. రాజ్యాంగ ముసాయిదా కమిటీని 1947 ఆగస్టు 29న రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఒక అధ్యక్షుడు, ఆరుగురు సభ్యులు ఉన్నారు.
అధ్యక్షుడు – బి.ఆర్. అంబేద్కర్
సభ్యులు:
1. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
2. సయ్యద్ సాదుల్లా
3. ఎన్. గోపాలస్వామి అయ్యంగార్
4. డాక్టర్ కె.ఎం. మున్షీ
5. బి.ఎల్. మిత్తర్ (కృష్ణమాచారి)
6. డి.పి. ఖైతాన్ (మాధవరావు)

8. **రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?**

జ. ప్రవేశికను పీఠిక, దిక్సూచి, ముందుమాట, ఉపోద్ఘాతం అని అంటారు. ఇది సాధించ వలసిన లక్ష్యాలను, ఆశయాలను తెలుపుతుంది. రాజ్యాంగ సారాంశం మొత్తం ప్రవేశికలో ఉంది. అందువల్లే ఠాకూర్‌దాస్ భార్గవ ప్రవేశికను 'రాజ్యాంగానికి ఆత్మవంటిది' అని వర్ణించారు.

9. **పార్లమెంటరీ ప్రభుత్వం గురించి రాయండి.**

జ. భారత రాజ్యాంగం భారతదేశానికి కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని సూచించింది. అయితే బ్రిటిష్ తరహా వారసత్వ రాజరికాన్ని భారతదేశం స్వీకరించలేదు. పార్లమెంటరీ ప్రభుత్వంలో రెండు రకాల కార్యనిర్వాహక వర్గాలు ఉంటాయి.

### 2. ప్రాథమిక హక్కులు- ఆదేశిక సూత్రాలు

1. **సమానత్వ హక్కు గురించి రాయండి.**

జ. 14-18 వరకు ఉన్న అధికరణలు సమానత్వ హక్కు గురించి తెలియజేస్తున్నాయి.
నిబంధన 14 – చట్టం ముందు అందరూ సమానమే.
నిబంధన 15 – రాజ్యం అయిదు (జాతి, కులం, మతం, లింగం, వర్ణం) రకాల వివక్షతను పాటించరాదు.
నిబంధన 16 – ఉద్యోగాల్లో సమాన అవకాశాలు.
నిబంధన 17 – అస్పృశ్యత నివారణ.
నిబంధన 18– బిరుదుల నిషేధం.

2. **స్వాతంత్ర్యపు హక్కు గురించి తెలపండి.**

జ. స్వాతంత్ర్యపు హక్కు గురించి 19-22 వరకు ఉన్న అధికరణలు తెలియజేస్తున్నాయి. 19వ అధికరణ ఆరురకాల స్వేచ్ఛను పేర్కొంది.
ఎ) భావవ్యక్తీకరణ, వాక్కు స్వేచ్ఛ.
బి) ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సభలు, సమావేశాలు నిర్వహించుకునే స్వేచ్ఛ.
సి) సంఘాలు, సమూహాలు ఏర్పరుచుకునే స్వేచ్ఛ.
డి) భారత భూభాగంలో సంచరించే స్వేచ్ఛ.
ఇ) భారత భూభాగంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించే స్వేచ్ఛ.
ఎఫ్) ఏదైనా వృత్తి, ఉపాధి, వ్యాపార వాణిజ్యాలు నిర్వహించుకునే స్వేచ్ఛ.
నిబంధన 20 – ఒక తప్పుకు ఒకే శిక్ష. చట్టాన్ని అతిక్రమించకపోతే శిక్షించరాదు.
నిబంధన 21 – జీవించే హక్కు
నిబంధన 21(ఎ) – 6-14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య.
నిబంధన 22 – అరెస్ట్ చేసిన వ్యక్తిని 24 గంటల్లోపు సమీపంలో ఉన్న న్యాయస్థానంలో హాజరుపరచాలి.

3. **మత స్వాతంత్రపు హక్కు గురించి తెలపండి.**

జ. ప్రతి వ్యక్తి తనకు ఇష్టమైన మతాన్ని స్వీకరించడం, మతపరమైన వ్యవహారాలను నిర్వ హించడం, విరాళాలను సేకరించడం, విద్యాలయాల్లో మత బోధన గురించి పేర్కొంటుంది.

4. **రాజ్యాంగ పరిహారపు హక్కు గురించి రాయండి.**

జ. రాజ్యాంగ పరిహారపు హక్కు మిగిలిన ప్రాథమిక హక్కులకు కంచెగా, భద్రతావలయంగా, రక్షణగా ఉపయోగపడుతుంది. అంబేద్కర్ ఈ హక్కును ప్రాథమిక హక్కులకు ఆత్మవంటిదని పేర్కొన్నాడు.

5. **ఆదేశిక సూత్రాలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?**

జ. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించారు. అవి.
1. సామ్యవాద సూత్రాలు
2. గాంధేయ వాద సూత్రాలు
3. ఉదారవాద సూత్రాలు

6. **అదనపు ఆదేశిక సూత్రాలు ఏవి?**

జ. 1. ఆదాయంలో అసమానతను తగ్గించడం.
2. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడం.
3. పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం.
4. పర్యావరణం, అడవులు, జంతువుల నిర్వహణ.

7. **ఏవైనా నాలుగు ప్రాథమిక విధులను తెల్పండి?**

జ. 1. స్వాతంత్ర్యం కోసం జరిగిన జాతీయోద్యమ ఆశయాలను అనుసరించడం.
2. దేశ రక్షణ కోసం అవసరమైతే దేశ సేవలో పాల్గొనడం.
3. ప్రతి ప్రాణి పట్ల దయ కలిగి ఉండడం.
4. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం, హింసను విడనాడటం.

### 3. కేంద్ర ప్రభుత్వం

1. **రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలంటే ఉండాల్సిన అర్హతలు ఏవి?**

జ. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కింది అర్హతలను కలిగి ఉండాలి.
1. భారతీయ పౌరుడై/పౌరురాలై ఉండాలి
2. 35 ఏళ్ల వయస్సు నిండి ఉండాలి.
3. లోక్‌సభ సభ్యుడిగా పోటీ చేయడానికి కావలసిన అర్హతలను కలిగి ఉండాలి.
4. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల్లో లాభానిచ్చే పదవిని కలిగి ఉండరాదు.

2. **ఎన్నికల గణం/రాష్ట్రపతి ఎన్నిక విధానాన్ని తెల్పండి.**

జ. భారత రాష్ట్రపతిని ఎన్నుకునే విధానాన్ని ఎన్నికల గణం (ఎలక్టోరల్ కాలేజ్) అంటారు. దీనిలో మూడు రకాల సభ్యులు ఉంటారు. వారు 1. పార్లమెంటు 2. రాష్ట్ర శాసనసభలు 3. ఢిల్లీ, పుదుచ్చేరి శాసనసభలకు ఎన్నికైన సభ్యులు. ఎన్నిక నైష్పత్తిక పద్ధతిలో ఒక ఓటు బదిలీ సూత్రాన్ని అనుసరించి జరుగుతుంది.

3. **మహాభియోగ ప్రక్రియ/రాష్ట్రపతి తొలగింపు గురించి రాయండి.**

జ. రాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే ప్రక్రియను మహాభియోగం అంటారు. రాజ్యాంగాన్ని అతిక్రమించాడనే అభియోగంతో రాష్ట్రపతిని పదవీచ్యుతుణ్ని చేసే వీలుంది. మహాభియోగ ప్రక్రియ అనేది పార్లమెంటు అనుసరించే పాక్షిక న్యాయ ప్రక్రియ.

4. **రాష్ట్రపతి పాలన (అధికరణ 356) గురించి రాయండి.**

www.sakshieducation.com

జ. ఏదైనా ఒక రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా పరిపాలన నిర్వహించనప్పుడు ఆ రాష్ట్ర గవర్నర్ ఒక నివేదికను రాష్ట్రపతికి పంపితే దాని ఆధారంగా రాష్ట్రపతి ఆ రాష్ట్రంలో అధికరణ 356 కింద రాష్ట్రపతి పాలన విధిస్తాడు.

5. **జాతీయ అత్యవసర పరిస్థితి తెలపండి.**

జ. భారత భూభాగానికి గానీ లేదా ఏదైనా ఒక ప్రాంత భద్రతకు ముప్పు పొంచి ఉందని రాష్ట్రపతి భావించినట్లైతే కేంద్రమంత్రి మండలి లిఖిత సలహా మేరకు జాతీయ అత్యవసర పరిస్థితిని విధించవచ్చు.

6. **రాష్ట్రపతి/ఉపరాష్ట్రపతుల పేర్లు ఏవైనా నాలుగు రాయండి.**

జ. 1. సర్వేపల్లి రాధాకృష్ణన్
2. వరాహగిరి వెంకటగిరి
3. రామస్వామి వెంకట రామన్
4. శంకర్ దయాళ్ శర్మ

7. **భారత ఉపరాష్ట్రపతి పదవికి ఉండాల్సిన అర్హతలు ఏమిటి?**

జ. 1. భారతీయ పౌరసత్వం ఉండాలి
2. 35 ఏళ్ల వయస్సు ఉండాలి.
3. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి ఉండాల్సిన అర్హత కలిగి ఉండాలి.

8. **ఉపరాష్ట్రపతి విధులేవి?**

జ. ఉపరాష్ట్రపతి విధులు రెండు రకాలు.అవి
1. రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించడం.
2. తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేయడం.

9. **ప్రధానమంత్రి నియామకం గురించి తెల్పండి.**

జ. లోక్‌సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుణ్ని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్ర ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతియే ప్రధానమంత్రి. ప్రస్తుత భారత ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్ దాస్ మోదీ కొనసాగుతున్నారు.

10. **కేంద్ర మంత్రి మండలి నిర్మాణాన్ని తెల్పండి.**

జ. కేంద్ర మంత్రి మండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
1. కేబినెట్ మంత్రులు
2. డిప్యూటీ మంత్రులు
3. స్టేట్ మంత్రులు

11. **మంత్రి మండలి అర్హతలు ఏమిటి?**

జ. మంత్రులుగా నియమితులవ్వడానికి కింది అర్హతలు కలిగి ఉండాలి.
1. పార్లమెంట్ ఉభయ సభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2. ఒకవేళ పార్లమెంట్ సభ్యత్వం లేకపోతే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరు నెలల్లోపు పార్లమెంట్ ఉభయసభల్లో ఏదో ఒక సభకు ఎన్నిక కావాలి.

## 4. రాష్ట్ర ప్రభుత్వం

1. **గవర్నర్ నియామకం గురించి రాయండి.**

జ. రాష్ట్ర ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి సలహా పాటిస్తాడు.

2. **గవర్నర్ వివేచనాధికారాలను తెల్పండి.**

జ. 1. ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం.
2. రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం.
3. శాసనసభను రద్దు చేయడం.
4. రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.

3. **రాష్ట్ర కార్యానిర్వాహక శాఖ గురించి రాయండి.**

జ. రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
1. ముఖ్యమంత్రిని నియమిస్తాడు
2. ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను గవర్నర్ నియమిస్తాడు.

4. **గవర్నర్ శాసన నిర్మాణ అధికారాలు ఏవేని రెండు రాయండి.**

జ. 1. గవర్నర్ శాసనసభలను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దుచేస్తాడు.
2. శాసన మండలిలో 1/6 వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. **ముఖ్యమంత్రి గురించి రాయండి.**

జ. భారత రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలియజేస్తాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసనసభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుణ్ని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. **రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి.**

జ. 1. ముఖ్యమంత్రి 2. కేబినెట్ మంత్రులు
3. రాష్ట్ర మంత్రులు

## 5. స్థానిక ప్రభుత్వాలు

1. **గ్రామసభ గురించి రాయండి.**

జ. గ్రామంలో రిజిష్టర్డ్ ఓటర్లు సభ్యులుగా ప్రతి గ్రామ పంచాయతీలో ఒక గ్రామసభ ఏర్పాటవుతుందని 243(ఎ) అధికరణ తెలియజేస్తుంది. సర్పంచ్ గ్రామసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.

2. **మండల పరిషత్ గురించి తెలపండి.**

జ. పంచాయతీరాజ్ వ్యవస్థలో రెండోది మండల పరిషత్. కొన్ని పంచాయితీలను కలిపి మండల పరిషత్‌ను ఏర్పరుస్తారు. ఎంపీపీ మండల పరిషత్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. వీటికి వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లు ఉన్నాయి.

3. **జిల్లా పరిషత్తు గురించి రాయండి.**

జ. జిల్లా స్థాయిలో అత్యున్నత స్వపరిపాలన సంస్థయే జిల్లాపరిషత్తు. జిల్లా పాలనకు ప్రధాన అధినేతగా కలెక్టర్ ఉంటారు. మండల పరిషత్ వ్యవహారాలను సమన్వయపరచడం దీని విధి.

4. **పురపాలక సంస్థ గురించి రాయండి.**

జ. చిన్న పట్టణాల పరిపాలన కోసం పురపాలక సంస్థలు ఏర్పడ్డాయి. వీటిని రాష్ట్ర శాసనసభ ప్రత్యేక శాసనం ద్వారా ఏర్పాటు చేస్తుంది. దీని సమావేశాలకు మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షత వహిస్తాడు.

5. **నగరపాలక సంస్థ గురించి రాయండి.**

జ. పట్టణ స్థానిక ప్రభుత్వాల్లో నగరపాలక సంస్థ అగ్రస్థానాన్ని వహిస్తుంది. 1688లో ముంబై, మద్రాస్, కలకత్తా నగరపాలక సంస్థలు దేశంలో తొలిసారిగా ఏర్పడ్డాయి. నగరపాలక సమావేశాలకు మేయర్ అధ్యక్షత వహిస్తారు.

www.sakshieducation.com